# నేనెవరికి కావాలి

చిట్టూరెడ్డి సూర్యకుమారి



పిచుకల కిచకిచమంటూ ప్రేమకలాపాలు మొదలైనవి అంటే తెల్లవారిందన్నమాట. సీలింగ్ ఫాన్‌కి పై కప్పుకు మధ్యనున్న బెత్తెడు స్థలములో నుంచి ఫాన రెక్క మీదకు వచ్చాయి. మొగపిచుక ఎటు గెంతితే అటు గెంతుతుంది ఆడు పిచుక. ఒక దానిని విడిచి మరియొకటి వేరుగ వుండటం తను (పద్మిని) ఎన్నడూ చూడలేదు. ముచ్చటగా వున్న స్త్రీ పురుష జంటను చూచినప్పుడు చిలుక-గోరింక అని అనక (పొత్తులేని వాటితో పోల్చే కంటె) ఎప్పుడూ కలిసికట్టుగా వుండే పిచుక జంటతో పోల్చితే బాగుంటుందేమో!

వసారమీద పిచుకల గూడునుండి పడిన గడ్డి పరకలను దులిపి పద్మిని ముందు వాకిలిదగ్గరికి వచ్చింది. గోరువంక నోటితో మిడతను కరచుకొని మిద్దెచూరుకు దగ్గరనున్న జామకొమ్మ మీదనుంచి 'గుటుక్ - గుటుక్'మని చూస్తూవుంది. ఎవ్వరూ దానిని చూడటం లేదని నిర్ధారణ చేసుకొని చూరులోకి దూరింది. వెంటనే కిసికిస్ మని దానిపిల్లలు (రెండు) చేసేధ్వని వినిపించింది.

మెల్లిగ నిట్టూర్చింది పద్మిని. ప్రొద్దుమొదలు ప్రొద్దుకుంగే వరకు గోరువంకల జంట ఎడతెరపి లేకుండ అలా ఏదో ఒకటి తెచ్చి వాటికి అందిస్తూనే వుంటాయి. ఊరంత నోరుతెరచి అవి మింగుతూనే వుంటాయి. అప్రయత్నంగా పద్మిని దృష్టి ప్రహరిగోడ ప్రక్కగానున్న విప్పచెట్టు మీదకు పోయింది. చిటారు కొమ్మలలో వున్న గూడులో గ్రద్దకూర్చునివుంది. దానిపైన అంతరిక్షంలో మరియొక గ్రద్ద ఎగురుతూ వుంది.

పదిగంటలవేళ యిల్లంత నిశ్శబ్దంగా వుంది. పిల్లలు కాలేజీ - బడులకు వెళ్ళారు. పద్మిని బియ్యంలోని మట్టి బెడ్డలను - వడ్ల గింజలను వేరేస్తూ ఏదో సినిమాలో(పుణ్యవతిలో) 'బియ్యంలో రాళ్ళు పోయకండి - పాలలో నీళ్ళు కలపండి కాని పాలలో నీళ్ళు పోయకండి పాపం వస్తుందిరా" అంటాడు ఓ త్రాగుబోతు ఆ మాటలు గుర్తుకు రాగా తనలో తానే నవ్వుకుంది.

ప్రొద్దుట ఫలహారపు ఎంగిలి గిన్నెలు కడుగుతూ వుంది పని పిల్ల. పెరడులో వున్న వేపచెట్టు మీద నుండి అలవాటుగా దిగింది కాకి. సైజులో దాదాపు దానంతేవున్న కాకిపిల్ల నోటికి ఏదో పుల్లిసాయి ముక్కలు దూరుస్తూనే వుంది. పక్షులన్నిటిలో రెక్కలువచ్చి ఎగిరేశక్తి వచ్చినా యింకా పిల్లలకు తిండి అందిస్తుంది కాకి కాబోలు అని తలంచింది

"ఏమిటో యీవాళ పక్షులమీదకు పోయింది మనసు" ఆమెకు మూడువందల మైళ్ళదూరంలో వున్న భర్త జ్ఞాపకాలను దూరం చేసుకోటానికి మనస్సును మళ్ళించినా వారి జ్ఞాపకాలు ఆమెను క్షణంకూడ వదలటల్లేదు. తనేమి వయస్సులోవున్న నవయువతికాదు. తలనెరుపు. చెంపలమీదకు వచ్చింది. పద్దెనిమిది సంవత్సరాల వివాహజీవితం అతి త్వరగా గడచిపోయింది. కాని వారులేని ఈ నెల ఎంతో కష్టంగ నడచింది. వారు అక్కడ ఒంటరిగావుంటూ ప్రాసినలేఖ మదిలో మెదలుతూంది. పలుమార్లు 'నేనెవరికి కావాలి' అని తనను తానె ప్రశ్నించుకొంటుంది. 'ఆమె గడిపినజీవితం' అనే వృత్తాన్ని పునరాలోచన చేసుకోసాగింది పద్మిని.

'స్వీట్ టీనేజ్‌లో' బి. యస్సీ. ఆనర్సు చదువుతున్న కమలాకర్‌తో అతి మామూలుగ వివాహం జరిగింది పద్మినికి. తల్లిగా ప్రమోషన్ వచ్చింది. కమలాకర్‌కు మూడు బహుమతులుగా ఇద్దరు కుమారులను, ఒకకుమార్తెను ఆమె యిచ్చినట్లు గవర్నమెంటువారు అతనికి గజెటెడ్ ఆఫీసరుగా ప్రమోషన్ యిచ్చారు. భగవానుని చల్లనిచూపులా వారి సంసార నౌక హాయిగ గడచిపోతూ వుంది. పద్మినిని విడిచి అతను ఒక్క రోజుకూడా వుండలేదు. కొత్త కనుమరుగైతేవాలు 'వద్దూ' అని పిలిచేవారు. ఏమిటండీ క్రొత్తపెళ్ళి కొడుకులా, అని నవ్వేది.

"క్రొత్తపెళ్ళికొడుకేనా పెళ్ళాన్ని కలువరించేది. క్రొత్తలో ప్రేమకంటె కోరిక ఎక్కువగా వుండేది. పోను పోను శారీరకంగా కంటే మానసిక బంధమే ఎక్కువవుతుంది. అతర్వాత శ్రీమతి కనుమరుగైతే సహించలేడు" మగవాడు అంటూ భార్యను దగ్గరకు తీసుకొనేవారు. పిల్లలు పిలుస్తున్నారనో వస్తున్నారనో. వారి బంధంలోనుండి తప్పుకొనేది సుతారంగా. పద్మినిని పసులుతూ "సీలో భార్యకన్న తల్లిమనస్సు ఎక్కువ. మనవాళ్ళని చూచి కుళ్ళుకొనే క్షణాలు కూడ లేకపోలేదు." అనేవాడు.

పిల్లలు పసివాళ్ళుగా వున్నప్పుడు కిక్కురుమన కూడదు (రాత్రిళ్ళు) బిగి కౌగిలిని వదులుచేసి, 'వాడిని చూచిరా' చిత్తం బయట భక్తి

దేవుని మీద అలాటి భక్తియే ప్రతి దేవుడు కోరదు ముద్దుకుకొని వదిలేవాడు.

మరలా ఆమె తిరిగి వచ్చేటప్పటికి "కోరిక" సంగతి ఏమోగాని గాఢంగ నిద్రలో మునిగి పోయే వాడు, మెల్లగ ప్రక్కలో చేరి పసుండేది.

పిల్లలు పెద్దవారైనారు. ఒక్కొక్క సంవత్సరం గడిచే కొలది వారు తల్లికి దూరం కాసాగారు. పెద్ద వాళ్ళిద్దరు దూరం అయినది ఆమె గ్రహించ లేదు. మూడవ వాడి తర్వాత చంటి వాళ్ళులేరు. వాడుగేళ్ళ వరకూ. తల్లి చంక దిగవిచంటి బడిలో వేయుగానె దూరం కాసాగాడు. అది సహజమే అయిన తల్లి మనస్సు చివుక్కుమంది. క్రొత్తల్లో బడి నుంచి రాగానే తల్లి ఒడిలో దూరేవాడు తర్వాత యింటికి రాగానే అమ్మ యింట్లో వుందో లేదోనని చూసేవాడు. ఇప్పుడు వున్నా ఒకటే లేకున్నా ఒకటేలా వుంది. వాళ్ళ అవసరాలు తీరితే చాలు. ఆసంగతి భర్తముందు ఎప్పుడైనా ఎత్తితే వారిని స్వతంత్రంగా బ్రతకని. ఎక్కువ ముద్దు చేయించుకోవటం కూడ యిష్టం వుండదు కొందరికి. ఎప్పటికైనా గూటినుంచి ఎగిరిపోయే వాళ్ళే. చివరికి మిగిలేది (ఈ గూటిలో) మనిద్ద రమే." వారు అనినది నిజం! నిజం! అని తల చింది పద్మిని.

కమలాకరానికి తెలంగాణాలో ఒక మారు మూలకి బదిలీ అయింది. కుటుంబము యావత్తూ తరలిపోవటానికి పిల్లల చదువులు అడ్డుతగిలాయి. పద్మిని పిల్లల చెంతనే వుండిపోవలసి వచ్చింది. పిల్లలను హాస్టల్లో చేరిపిస్తే సరి అని కమలాకరం అన్నాడు.

తిండికి యిబ్బంది పడతారనే సాకుతో వారిని వదలి వుండలేక పిల్లల దగ్గరే వుండిపోయింది. "ఈకాలం పిల్లలు ఉద్దండులు. హాస్టల్లోకూడ వుండి పోగలరు. పిలిచి పిల్చేదాక పిల్చయినా త్రాగుదా మనే ధ్యాసకూడ వుండదు వారికి. క్రొత్తవూర్లో యేమి యిబ్బంది పడిపోతున్నారో" వారిమీద మమ తతో మనస్సంతా నిండిపోయింది. ఇక ఒక్క నిముషం కూడ వుండలేకపోయింది. కావలసిన యేర్పాట్లన్నీ గబగబ చేసేసింది.

పిల్లలను ఇంటిని అమ్మకు అప్పజెప్పింది. తను వస్తున్నట్లు భర్తకు టెలిగ్రాంయిచ్చి బయలుదేరింది

రైల్లో ఆడవాళ్ళ పెట్టెలో జాగ్రత్తగా కూర్చుంది పద్మిని. ఎదురుసీట్లో ఒక వయసుమళ్ళిన స్త్రీ ఆమె కూతురు కాబోలువున్నారు. ముసలామెకు, పద్మినికి మాట మాట కలిసింది. ముసలామె సంభా షణ ప్రారంభించింది." చదువుకొనె పిల్లలను మీ అమ్మదగ్గర వదలి మీ వారి దగ్గరకు పోతున్నా వన్నమాట... తల్లీ! మాంచి పనిచేస్తున్నావు. ఇది నా కూతురు. దీని మొగుడికి మంచి ఆఫీసరు ఉద్యోగమే అయింది. అది అటవీ ప్రాంతం అని పనిమాలు. క్లబ్బులు అద్దెకిచ్చే పుస్తకాలు లేవని పల్లెటూరు నాకు సరి పడదు అంటూ పుట్టింట్లో వుండి పోయింది. తండ్రి మహరాజు వత్తాసు చాలా వుందిలే! అమ్మా! మొగుడి దగ్గర నుండి బాగా డబ్బు తెప్పించుకుంటూ జల్సాగవుంది. ఎప్పుడో సెలవలు దొరికినప్పుడు వచ్చిపోతూ వుండేవాడు. ఆయన మహరాజు ఒంటరిగా ఎన్నాళ్ళుంటాడు? చెప్పే ఆడది. చూసే ఆడది లేకుంటే యేమవుతుంది! అంట!...... మెల్లగ సరాయి ఆడవాళ్ళ తర్వాత త్రాగుడు యిక మూడోది తప్పని సరిగ దానంతట అదే అలవాటైనది యేమిటి, అంతం!...... యిప్పుడు పేక దాకా (గొంతుపట్టుకొని అభిన యించింది) ఏదో కేసులో యిరుక్కొని పోయాడు. ఉద్యోగానికే ముప్పు వచ్చేలా వుంది. మగవాడు దాగుపడితే చెడినా ఆడదే కారణం! అని గుక్క త్రిప్పుకొంది ముసలామె.

"అలా అంటె బుచ్చిబాబుగారి విమలకి కోపం వస్తుంది" అని ఆమె కూతురు అంది.

"ఇదో యిదొహ పిచ్చి!" ముసలామె.

పద్మిని నవ్వుకుంటూ 'ఇలాంటి ప్రలోభాలకి లొంగే వయస్సుకాదు వారిది" అనుకొంది.

కమలాకరమ్ స్ట్రిక్ట్ ఆఫీసర్. ఏ ప్రలోభానికి లొంగే రకముకాదు. తెలంగాణాలో కొన్ని పల్లె టూర్లు యింకా 'దేశ్‌ముఖ్' ల పరిపాలనలో వున్నా యని చెప్పవచ్చు. ఆ ఊరి రైతుని ఒక కేసులో బుక్ చేశాడు. కమలాకర్, ఆ రైతుయొక్క యజమాని అతని తరపున వచ్చి "నేను పలానా" ఇతని మీద వున్న కేసుని రద్దు చెయ్యాలి' అన్నాడు.

"వీలులేదు" అన్నారు కమలాకర్. వచ్చిన తన తలవూపి వెళ్ళిపోయాడు. వేదాంతి అ నవ్వుకొన్నాడు కమలాకరం


మర్నాడు దాని మనిషి అప్పలా 'మిడిసా బిగించి సున్నగ కొప్పు దువ్వి వెండి సొమ్ము చిరుశబ్దం చేస్తూవుండే చీపురుపట్టుకొని పని దిగింది.

నిద్రపట్టని కమలాకరం వేకువనే లేచి ఆఫీస ఫైల్సు చూస్తున్నాడు. పడకగది తుడుస్తున్న ప పనిమనిషి కెవ్వుమంటూ కేకవేసింది.

ఏ విషపురుగో కరచివుంటుందని ఒక్క పరుగు ఆఫీసు గదిలో నుండి వచ్చాడు. అతను మరీ దగ్గ రకు రాగానే పొలికేలు పెట్టుకుంటూ ఇంటి బయ టికి పరుగున వెళ్ళింది. ఏమీ బోధపడని అతన దానివెనకాతలే వెళ్ళాడు దానిఅరుపులకు చుట్టు ప్రక్కలనుంచి జనంవచ్చి పోగయ్యారు. అదేమిటో అరచి చెప్పుతుంది.' "ఆదొర అచ్చిండు (వచ్చాడు చుట్టె సిండు ...

ఆఫీసర్ అయిన కమాలాకరానికి అర్థం చేసు కోటానికి ఎంతోసేపు పట్టలేదు. "రామచంద్రా" అని తలపట్టుకొని కూర్చుండిపోయాడు. అతని దొర (యజమాని) ఎత్తుగడ అది. తనను 'రేపింగ్' కేసులో యిరికించాడు. సాక్ష్యానికి కొదువలేదు.

సంక్రాంతి ముగ్గు




— కె. రేణుకాదేవి, ఎర్రగుంటపల్లి




# పాతివ్రత్యం - పూర్వాపరాలు

—శ్రీమతి జి. యస్. కె. రావ్

తరతరాలుగా, యుగ యుగాలుగా, జగ జగాల పతివ్రతలకు, శీలానికి పేరు పొందింది మన భారతదేశం. పాతివ్రత్యాన్ని పరమపథంగా భావించి, పతివ్రతల వరసంలోనే మునిగిపోయింది మన భారత మహిళాలోకం నేటిదాకా కూడ. అంతే కాదు మన సంస్కృతిని, మన దేశాన్ని, మన (హిందూ) మతాన్ని ఉత్కృష్టంగా భావించే చాల మంది పురుషులుకూడ పాతివ్రత్యానికి పరాకాష్ఠ భారతదేశమేనని, శీలానికి, సాధ్వీమతానికి భారతదేశమేనని పొంగిపోతూ ఉపన్యాసాలు దంచుతుంటారు. అంతేకాదు అసలు పాతివ్రత్యం, శీల్యం, నీతి ప్రపంచంలో ఇంకే దేశాలకు ముఖ్యంగా పాశ్చాత్యులకు లేవని, అది ఒక్క మన సొమ్మేనని పొంగిపోతుంటారు.

కాని నిజం అది కానేకాదు. మానవ చరిత్ర మొదటి నుంచి పరిశీలించి చూస్తే, వివిధ ప్రాంతాలలో ప్రజలు, విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు లోనైనాకూడా కుడి ఎడమగా ఒకే అభ్యుదయ పథాన సాగిపోతున్నారని తెలుస్తుంది. కనుక పాతివ్రత్యం పరాకాష్ఠ నొందినరోజుల్లో మనవలెనే ఇతర ప్రాంతాల ప్రజలుకూడా పాతివ్రత్యానికి, శీలానికి బహుళప్రాధాన్యత నిచ్చారనేది కాదనలేని విషయం.

ఏ రోజుల్లో నయినా ఆనాటి ఆచారాల, సాంప్రదాయాల వ్యాప్తికి, వాటి పటిష్టతకు సాహిత్యాన్ని ఉపయోగించుకోవటం సర్వసాధారణమైన విషయం. అలానే పాతివ్రత్యయుగాల్లో పతివ్రతల సాహిత్యం అభివృద్ధినొందింది. అలా చెందటంలో భావోన్నతి, మేధోశక్తి, నాగరికత ఉచ్ఛస్థితిలో నున్న మనదేశంలో ఆ సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది.

ఎక్కడయితే, ఆచార సాంప్రదాయాలు బాగా అమలు జరుగుతాయో! అక్కడ కొన్నాళ్ళ తరువాత మూఢ విశ్వాసాలు బహుళంగా నాటుకపోతాయి. అలానే ఆనాటిసాహిత్య పటిష్టత రానురాను మూఢవిశ్వాసంగా మనసమాజంలో మిగిలిపోయింది. దాన్ని మరచిపోలేక మనం, మనకు పూర్వం చాలాగొప్పస్థితి వుండేదని అనుకుంటున్నాం, అలానే ఆచార సాంప్రదాయాలు ఆనాడు అంతగా అభివృద్ధి చెందని ప్రాంతాలు కాలాను గుణంగామారి, అభివృద్ధిపథంలో పాత భావాలను వదలాయి. కాని మనం పాతబాటలను విడవలేక, కొత్తబాటలను అసహ్యించుకుంటున్నాం. అంతేకాని పాతివ్రత్యం, శీల్యం, నీతి మన ఒక్కళ్ళ సొమ్మేకాదు. పైగా మనదేశంలో కూడ పాతివ్రత్యం కాలానుగుణంగా పరిణామం చెందింది.

అసలు పాతివ్రత్యం అనేమాట ఎప్పుడు పుట్టిందో ఇదమిద్ధంగా చెప్పటం కష్టం. వేద కాలంలో పాతివ్రత్యపు జాడలు కానరావు. పైగా వేదకాలపు మొదటిరోజుల్లో మాతృస్వామ్యంవుండేది. కనుక పాతివ్రత్యం, స్త్రీ స్వాతంత్ర్యం మొదలగు సమస్యల ప్రసక్తి లేదు. తరువాత ఉపనిషత్ కాలంలో ఈజాడలు కనిపిస్తాయి.

కాపీశర్మారావుగారు ప్రపంచంలోని చాలా పరిశోధక గ్రంథాలను ఆధారంగా "దేవాలయాల మీద బూతుబొమ్మలెందుకు?" "పెళ్ళి దాని పుట్టుపూర్వోత్తరాలు" అనే పుస్తకాలు రాశారు. వాటిల్లో ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో స్వేచ్ఛాప్రణయం సాగిందని, మనదేశంలో కూడా ఆ పద్ధతి బాగా సాగిందని వివరించారు. కాని ఆ పద్ధతి ఏరోజుల్లో సాగిందో విశదంగా వివరించలేదు. నేననుకోవటం వేదకాలపు మొదటిరోజుల్లో సాగిన

---

ఊరి పూరంతా చిలుకపలుకులే పలుకుతారు......

పరిస్థితి యిలావున్నప్పుడు పొట్టిగిత్తలా - పొట్టిలావున్న ఎడ్లబండిమండి ప్లాస్టిక్ బుట్ట పట్టుకొని దిగింది పద్మిని. పద్మినిని ఎదుర్కొనుటకు సిగ్గని పించింది కమలాకరానికి. అచేతనుడై వున్న భర్త చెంత చేరింది. ఆమె గుండెల్లో ముఖం దాచుకొన్నాడు. పద్మినికి అంతా వివిపిస్తూ 'నన్ను నమ్ము తావా!' అన్నట్లు చూశారు. అతని తలను నిమురుతూ వున్నదల్లా ఆగి నుదుట చుంబించింది.

"మన దేశము మారదా?" బాధగా అన్నారు.


"మనదేశమేకాదు, ఏ దేశమూ మారదు మంచి. చెడు, చీకటి - వెలుగుల్లా ఎప్పుడూ వుంటాయి. భర్తను ఓదార్చి గృహ కృత్యాలల్లో మునిగిపోయిన పద్మినికి తనెవరికి కావాలో తెలిసికొంది.

(కమలాకరం ఆ కేసులో నుండి తప్పుకోటానికి తను బుక్ చేసిన ఫైలు ఆ 'దొర' ఎదుట చించివేశాడని వేరె చెప్పనవసరం లేదనుకుంటాను

★

---

## సంక్రాంతి ముగ్గులు



యం. స్వరాజ్యలక్ష్మి, అనంతపురం